


epaper. aksharakalam. com

# అక్షరకలం


తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

సంపుటి : 19 సంచిక : 80 | 04-06-2026 గురువారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00

## తెలంగాణలో పెట్టుబడులు, వాణిజ్యంపై

# ప్రధానంగా చర్చలు



- ఐటీ, ఫార్మా, గ్రీన్ ఎనర్జీ వంటి రంగాల్లో సహకారానికి అంగీకారం
- పెట్టుబడులకు పూర్తి సహకారం అందిస్తామని సీఎం రేవంత్ హామీ
- సీఎం రేవంత్‌తో దక్షిణాఫ్రికా డిప్యూటీ ప్రెసిడెంట్ భేటీ

2 లో..

తెలంగాణ, దక్షిణాఫ్రికా మధ్య వాణిజ్య, ఆర్థిక సంబంధాలను బలోపేతం చేసే దిశగా కీలక అడుగుపడింది. బుధవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో దక్షిణాఫ్రికా డిప్యూటీ ప్రెసిడెంట్ షిపోకోసా పాలస్ మషాటిలే బృందం సమావేశమైంది. హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిన ఈ భేటీలో ఇరుపక్షాల మధ్య పెట్టుబడులు, వాణిజ్య అవకాశాలపై ప్రధానంగా చర్చించారు.సమాచార సాంకేతికత (ఐటీ), ఫార్మా, గ్రీన్ ఎనర్జీ, విద్య, నైపుణ్యాభివృద్ధి, మెడికల్ టూరిజం వంటి కీలక రంగాల్లో పరస్పర సహకారంపై చర్చించారు.



## చీలిక దిశగా తృణమూల్ కాంగ్రెస్

### మెజార్టీ ఎమ్మెల్యేల తిరుగుబావుటా

### 59 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉంది

### బహిష్కృత ఎమ్మెల్యే రితబ్రత బెనర్జీ వెల్లడి

అంతర్గత విభేదాలతో టీఎంసీ పార్టీ సతమతమవుతోన్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. తనకు 59 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని తృణమూల్ కాంగ్రెస్ నుంచి బహిష్కరణకు గురైన ఎమ్మెల్యే రితబ్రత బెనర్జీ పేర్కొన్నారు. అసెంబ్లీలో పార్టీకి మొత్తం 80 మంది శాసనసభ్యులు ఉండగా.. వారిలో మూడింట రెండొంతుల కంటే ఎక్కువమంది మద్దతు తమకు ఉందని పేర్కొంటూ స్పీకర్‌కు లేఖ సమర్పించారు.

2



## మద్యం ఆదాయంపై ప్రత్యేక దృష్టి

### అందుబాటులోకి కొత్తగా 150, 200 ఎంఎల్ బాటిళ్లు

తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మద్యం విక్రయాలకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న మద్యం సీసాల పరిమాణాలకు అదనంగా కొత్త సైజులను ప్రవేశపెట్టేందుకు చర్యలు ప్రారంభించింది.

2



2

## ఢిల్లీ హోటల్‌లో ఘోర అగ్నిప్రమాదం

### 21మంది దుర్మరణం చెందినట్లు గుర్తింపు

### ప్రమాద ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి

:దేశ రాజధాని ఢిల్లీలోని ఓ హోటల్‌లో ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అగ్నిప్రమాదం కారణంగా 21 మంది చనిపోగా.. 20 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు.



## తెలంగాణ ఏర్పాటుపై ఎందుకీ అక్కసు

### రాష్ట్ర ఏర్పాటుతో 11 రోజులు అనడం తినలేదన్నావ్

### మా ఇంటికి వస్తే సోదరుడిగా ఆదరిస్తా..బిర్యానీ పెడతా

### మా సచివాలయంలో వేలు పెడతానంటే ఊరుకుంటామా

### పవన్ కళ్యాణ్‌కు కెటిఆర్ ఘాటు హెచ్చరిక

వివరాలు 2లో..

తెలంగాణ కచ్చితంగా ఇక్కడి భూమి పుత్రుల జాగీరే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఏపీ డిప్యూటీ సీఎంగా పవన్‌ను గౌరవిస్తామని.. సోదరుడిగా ఇంటికి వస్తే.. హైదరాబాద్ బిర్యానీ పెడతామన్నారు. అంతే కానీ.. తమ సచివాలయంలో కూర్చుంటామంటే కుదరదన్నారు. ఈ మేరకు ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు కేటీఆర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. బుధవారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో జనసేన కొత్తగా చేసేదేముందని కేటీఆర్ అన్నారు. దేశభక్తి గురించి పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం తమకు లేదన్నారు. 2023 ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల్లో కూడా జనసేన పోటీ చేసిందని గుర్తుచేశారు.



2

## ఫోన్ ట్యాపింగ్‌లో మరో పరిణామం

### అడిషనల్ ఎస్పీ భుజంగరావు ఇంట్లో ఎసిబి సోదాలు

## ఆన్‌లైన్ బెట్టింగ్‌కు రాజ్యాంగ రక్షణ లేదు


### సుప్రీకోర్టు ధర్మాసనం స్పష్టీకరణ

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

:ఆన్‌లైన్ బెట్టింగ్ అనేది నైపుణ్యానికి సంబంధించిన ఆట అయినప్పటికీ దానికి రాజ్యాంగ రక్షణ ఉండబోదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. వివిధ క్రీడలపై ఆన్‌లైన్ బెట్టింగ్‌లను నిషేధిస్తూ తమిళనాడు, కర్ణాటక చేసిన చట్టాల రాజ్యాంగబద్ధతను సమర్థించింది. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ అంశాలపై చట్టాలు రూపొందించేందుకు రాష్ట్రాలకు పూర్తి అధికారం ఉందని జస్టిస్ పార్థివాలా, జస్టిస్ ఆర్.మహదేవన్ లతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. సమాజ హితం, శాంతి భద్రతల దృష్ట్యా ఆన్‌లైన్ గేమింగ్ ఎ÷-లాట్‌ఫామ్‌లపై నిషేధం విధించడాన్ని సమర్థిస్తున్నట్లు తెలిపింది. ఈ తీర్పుతో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల నిషేధానికి మార్గం సుగమమైంది. ఆన్‌లైన్ రమ్మీ, పోకర్ వంటి యాప్‌లలో డబ్బులు పందెంగా పెట్టడాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. అటువంటి ఆటలు ఆడడానికి నైపుణ్యం అవసరమైనా... వాటిపై డబ్బులు పందేలు కాస్తే అది 'జూదం' కిందకే వస్తుందని పేర్కొంది. ఆన్‌లైన్ వ్యసనాల వల్ల యువత అప్పుల పాలై, ఆత్మహత్యలు చేసుకుంటున్న సామాజిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని ఈ తీర్పు వెలువరిస్తున్నట్లు తెలిపింది.

## కర్నాటక సిఎంగా డికె

# శివకుమార్ ప్రమాణం



2

### ఉపముఖ్యమంత్రిగా జి. పరమేశ్వర్

### మొత్తం 13 మంది మంత్రుల ప్రమాణం

### సిద్ధరామయ్య, ఖర్గేల తనయులకు కేబినేట్‌లో చోటు

### కార్యక్రమానికి హాజరైన రాహుల్, ఖర్గే, వేణుగోపాల్ , రేవంత్ రెడ్డి

## నేడు కేరళను తాకనున్న నైరుతి

### కేరళతోపాటు తమిళనాడు తదితర ప్రాంతాలకు విస్తరణ

విశాఖపట్నం,

నైరుతి రుతుపవనాలు రాబోయే 24 గంటల్లో కేరళంలోకి ప్రవేశించ నున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. తద్వారా క్రమంగా దేశంలోని మిగతా ప్రాంతాల్లోకి రుతుపవనాలు విస్తరించనున్నాయి. గురువారం నైరుతి రుతుపవనాలు.. నైరుతి, ఆగ్నేయ అరేబియా సముద్రంలోని ప్రాంతాలు, లక్షద్వీప్ దీవులు, కేరళ, తమిళనాడులోని కొన్ని ప్రాంతాలకు విస్తరించే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. పశ్చిమ ఉత్తర్‌ప్రదేశ్ మీదుగా ఉన్న ఉపరితల ఆవర్తనం ప్రభావంతో మధ్యప్రదేశ్ నుంచి విదర్భ, తెలంగాణ, రాయలసీమ మీదుగా ఉత్తర తమిళనాడు వరకు ద్రోణి కొనసాగుతోంది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో వచ్చే ఐదు రోజులపాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే సూచనలు ఉన్నాయని వెల్లడించారు. గడిచిన 24 గంటల్లో అత్యధికంగా కావలిలో 42 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైందని వాతావరణ శాఖ తెలిపింది.

# తెలంగాణ ఏర్పాటుపై ఎందుకీ అక్కసు

## చీలిక దిశగా తృణమూల్ కాంగ్రెస్

### మెజార్టీ ఎమ్మెల్యేల తిరుగుబావుటా

### 59మంది ఎమ్మెల్యేల మద్దతు ఉంది

### బహిష్కృత ఎమ్మెల్యే రితబ్రత బెనర్జీ వెల్లడి

**కోల్‌కతా, అక్షరకలం ప్రతినిధి**

అంతర్గత విభేదాలతో టీఎంసీ పార్టీ సతమతమవుతోన్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. తనకు 59 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని తృణమూల్ కాంగ్రెస్ నుంచి బహిష్కరణకు గురైన ఎమ్మెల్యే రితబ్రత బెనర్జీ పేర్కొన్నారు. అసెంబ్లీలో పార్టీకి మొత్తం 80 మంది శాసనసభ్యులు ఉండగా.. వారిలో మూడింట రెండొంతుల కంటే ఎక్కువమంది మద్దతు తమకు ఉందని పేర్కొంటూ స్పీకర్‌కు లేఖ సమర్పించారు. టీఎంసీ తిరుగుబాటు వర్గం ఆయనను కొత్త ప్రతిపక్ష నేతగా ప్రతిపాదిస్తు న్నట్లు తెలుస్తోంది. టీఎంసీ పార్టీని చీల్చి, గుర్తును కూడా సొంతం చేసుకునేందుకు దాదాపు 50 మందికి పైగా ఎమ్యెల్యేలు ప్రయత్నిస్తున్నట్లు స్వయంగా తృణమూల్ అధికార ప్రతినిధి రిజుదత్తా పేర్కొన్న అనంతరం ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. ఫిరాయింపుల నిరోధక చట్టం నిబంధనల ప్రకారం.. అనర్హత వేటు పడకుండా ఉండేందుకు చీలిక వర్గానికి మూడింట రెండొంతుల శాసనసభ్యుల మద్దతు అవసరం. అంటే తృణమూల్ తిరుగుబాటు వర్గంలో 53 మంది ఎమ్మెల్యేలు ఉండాలి. ప్రస్తుతం రెబల్ వర్గానికి అంతకంటే ఎక్కువ (59) మద్దతు ఉండడంతో వారు టీఎంసీ పేరు, చిహ్నాన్ని సొంతం చేసుకునే అవకాశం ఉంది. తృణమూల్ తమ శాసనసభా పక్ష నేతగా ఇటీవల శోభన్‌దేబ్ ఛటోపాధ్యాయ్‌ని నియమించింది. అయితే ఆ నియామక ఉత్తర్వుల్లో తమ సంతకాలను ఫోర్జరీ చేశారంటూ పార్టీ ఎమ్మెల్యేలు రితబ్రత బెనర్జీ, సందీపన్ సాహా స్పీకర్‌కు ఫిర్యాదు చేయడం కలకలం సృష్టించింది. ఈ పరిణామంతో రితబ్రత, సందీపన్‌లను సోమవారం తృణమూల్ సస్పెండ్ చేసింది. నాటి నుంచి పార్టీలో తిరుగుబాటు వర్గానికి రితబ్రత నాయకత్వం వహిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు టీఎంసీలో కొనసాగుతోన్న గందరగోళం నేపథ్యంలో ఆ పార్టీకి చెందిన 15 మంది ఎంపీలు తనను సంప్రదించారని బెంగాల్ భాజపా నేత దిబ్యేందు అధికారి ప్రకటించారు. అయితే ప్రస్తుతానికి ఎవరినీ పార్టీలోకి తీసుకోకూడదని భాజపా అధిష్ఠానం నుంచి ఆదేశాలు అందాయని తెలిపారు. ఈ విషయంపై పార్టీ అధినేత మాత్రమే నిర్ణయం తీసుకుంటారన్నారు. టీఎంసీ పార్టీలో సంక్షోభం మరింత తీవ్రమయ్యే రోజు దగ్గరలోనే ఉందని.. మమతా బెనర్జీ నేతృత్వంలోని పార్టీ పతనం వైపు పయనిస్తోందని అన్నారు.

## మద్యం ఆదాయంపై ప్రత్యేక దృష్టి

### అందుబాటులోకి కొత్తగా 150, 200 ఎంఎల్ బాటిళ్లు

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మద్యం విక్రయాలకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న మద్యం సీసాల పరిమాణాలకు అదనంగా కొత్త సైజులను ప్రవేశపెట్టేందుకు చర్యలు ప్రారంభించింది. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ పాత నిబంధనలను సవరిస్తూ తాజా ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం మార్కెట్లో 90ఎంఎల్, 180ఎంఎల్, 375ఎంల్, 750ఎంఎల్ పరిమాణాల్లో మద్యం బాటిళ్లు అందుబాటులో ఉన్నాయి. వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వీటితో పాటు కొత్తగా 150, 200 ఎంఎల్ పరిమాణాల్లో మద్యం సీసాలను కూడా అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఎక్సైజ్ శాఖ ప్రకటించింది. అయితే, కొత్త సీసాల పరిమాణాలు అందుబాటులోకి వచ్చినప్పటికీ మద్యం ధరల్లో ఎలాంటి మార్పులు ఉండబోవని ఎక్సైజ్ శాఖ స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం మద్యం మార్కెట్లో కొత్త మార్పులకు దారితీయనుంది.

## ఢిల్లీ హోటల్‌లో ఘోర అగ్నిప్రమాదం

### 21మంది దుర్మరణం చెందినట్లు గుర్తింపు

### ప్రమాద ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

:దేశ రాజధాని ఢిల్లీలోని ఓ హోటల్‌లో ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అగ్నిప్రమాదం కారణంగా 21 మంది చనిపోగా.. 20 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే.. మల్వియా నగర్‌లోని, హౌజ్ రాణీ లైన్‌లో ఐదంతస్తుల భవనం ఉంది. భవనం బేస్‌మెంట్‌లో 'లెమన్ గ్రీన్ రెస్టారెంట్' ఉంది. బుధవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో రెస్టారెంట్‌లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. మంటల్లో చిక్కుకుని 21 మంది ప్రాణాలు కోల్పోయారు. 20 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో హోటల్‌లో 40 మందికి పైగా జనం ఉన్నట్లు తెలుస్తోంది. వీరిలో ఎక్కువ మంది మధ్య ఆసియా, ఆఫ్రికాకు చెందిన వారు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం జరగడానికి గల కారణాలు తెలియరావాల్సి ఉంది. హోటల్‌లో జరిగిన అగ్నిప్రమాదంపై ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ. 2లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. క్షతగాత్రులకు రూ.50 వేల చొప్పున ఇస్తామని తెలిపారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## ఫోన్ ట్యాపింగ్‌లో మరో పరిణామం

### అడిషనల్ ఎస్పీ భుంజగరావు ఇంట్లో ఏసిబి సోదాలు

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

నగరంలో ఏసీబీ అధికారుల సోదాలు కలకలం రేపుతున్నాయి. రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న అడిషనల్ ఎస్పీ భుజంగరావు ఇంట్లో బుధవారం ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. మొత్తం 15 ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు సోదాలు చేస్తున్నారు. భుజంగరావు బంధువుల ఇళ్లల్లోనూ ఏసీబీ దాడులు కొనసాగుతున్నాయి. సూర్యాపేటలోనూ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయన్న ఆరోపణల నేపథ్యంలో కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు.. హైదరాబాద్‌తో పాటు పలు ప్రాంతాల్లో సోదాలు చేపట్టారు. ఈరోజు సాయంత్రం వరకు సోదాలు కొనసాగే అవకాశం ఉంది. ఇప్పటికే ఫోన్ ట్యాపింగ్ కేసులో భుజంగరావు కీలక నిందితుడిగా ఉండి అరెస్ట్ అయి జ్యుడిషియల్ రిమాండ్‌కు వెళ్లి ప్రస్తుతం సస్పెండ్‌లో ఉన్నారు. పోలీస్ శాఖలో పనిచేసిన సమయంలో భారీగా ఆస్తులు కూడబెట్టారనే అభియోగం నేపథ్యంలో ఏసీబీ అధికారులు ఏకకాలంలో 15 చోట్ల సోదాలు నిర్వహిస్తున్నారు.

## జూబ్లీ వద్ద ప్రయాణికులపై దూసుకెళ్లిన బస్సు

### బస్సు చక్రాల కింద ఇరుక్కు పోయిన యువకుడు

### క్రేన్ సాయంతో యువకుడికి విముక్తి..ఆస్పత్రికి తరలింపు

**హైదరాబాద్,**

సికింద్రాబాద్ జూబ్లీహిల్స్ బస్టాప్ సమీపంలో బుధవారం ఆర్టీసీ బస్సు బీభత్సం సృష్టించింది. నియంత్రణ కోల్పోయిన బస్సు ఒక్కసారిగా ప్రయాణికులపైకి దూసుకెళ్లింది. జేబీఎస్ నుంచి కార్ఖానా వైపు వెళ్తున్న బస్సు అదుపు తప్పి ప్రయాణికులపైకి దూసుకెళ్లింది. ఈ క్రమంలో రోడ్డుపై వెళ్తున్న శివ అనే ద్విచక్ర వాహనదారుడిని బలంగా ఢీకొట్టింది. దీంతో యువకుడు తన బైక్‌తో సహా బస్సు ముందు చక్రాల కింద ఇరుక్కుపోయాడు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి యువకుడిని కాపాడేందుకు శతవిధాలా ప్రయత్నించారు. కానీ బస్సును జరపడం సాధ్యం కాలేదు. సమాచారం అందుకున్న మారేడుపల్లి ట్రాఫిక్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. వెంటనే క్రేన్‌ను రప్పించి, బస్సును పక్కకు జరిపి, యువకుడిని బయటికి తీశారు. అనంతరం అతన్ని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నారు.

## రాష్ట్ర ఏర్పాటుతో 11 రోజులు అనవం తినలేదన్నావ్

### మా ఇంటికి వస్తే సోదరుడిగా ఆదరిస్తా..బిర్యానీ పెడతా

### మా సచివాలయంలో వేలు పెడతానంటే ఊరుకుంటామా

### పవన్ కళ్యాణ్‌కు కెటిఆర్ ఘాటు హెచ్చరిక

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణ కచ్చితంగా ఇక్కడి భూమి పుత్రుల జాగీరే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఏపీ డిప్యూటీ సీఎంగా పవన్‌ను గౌరవిస్తామని.. సోదరుడిగా ఇంటికి వస్తే.. హైదరాబాద్ బిర్యానీ పెడతామన్నారు. అంతే కానీ.. తమ సచివాలయంలో కూర్చుంటామంటే కుదరదన్నారు. ఈ మేరకు ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు కేటీఆర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. బుధవారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో జనసేన కొత్తగా చేసేదేముందని కేటీఆర్ అన్నారు. దేశభక్తి గురించి పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం తమకు లేదన్నారు. 2023 ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల్లో కూడా జనసేన పోటీ చేసిందని గుర్తుచేశారు. 2018లో చంద్రబాబు కూడా పోటీ చేశారని తెలిపారు. 'పవన్.. తెలంగాణలో పోటీ చేయండి.. ఎవరు వద్దంటున్నారు. ఇక్కడకు వచ్చి అనాయాసంగా మాట్లాడటం సరికాదు. నిజాం సర్కార్‌కు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు కదం తొక్కిన నేల ఇది. ఆవిర్భావ దినోత్సవం రోజు విభజన తీరు సరిగా లేదని అంటున్నారు. తెలంగాణపై ఉల్టాపల్టా మాటలెందుకు? తెలంగాణ ఏర్పడినప్పుడు 11 రోజులు అన్నం తినలేదని చెప్పారు. తెలంగాణ ఆవిర్భావం



రోజు పవన్ సభ పెడతానంటే ఎలా. పవన్ మీటింగ్‌ను అడ్డుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వం' అని తెలిపారు. తెలంగాణకు దిక్సూచి కేసీఆర్ అని.. వేరే ఎవరూ అవసరం లేదన్నారు. 'పవన్ కళ్యాణ్.. మీరు ఇక్కడకి రండి.. మీ కుటుంబాలు, వ్యాపారాలు ఇక్కడే ఉన్నాయి. ప్రాంతాలుగా విడిపోయినా.. ప్రజలుగా కలిసి ఉండాలని కోరుకున్నాం. ప్రాంతీయవాదం ఉగ్రవాదంతో సమానమని పవన్ అన్నారు. మద్రాసు నుంచి ఆంధ్ర వేరు పడాలని పొట్టి శ్రీరాములు పోరాడారు. అది కూడా ప్రాంతీయవాదమే అంటారా? మోదీ తన ప్రాంతీయవాదంతో.. తెలంగాణకు వచ్చిన పరిశ్రమలను తరలించుకుపోతున్నారు. జాతీయవాదం ముసుగులో ఆర్థిక పాంత్రీయవాదం చేయటం సరైందేనా? దీనికి పవన్ కల్యాణ్ సమాధానం చెప్తారా' అని కేటీఆర్ ప్రశ్నించారు. వందల మంది బలిదానాల రక్తంతో తడిసిన నేల తెలంగాణ అని మాజీ మంత్రి అన్నారు. ఒకటికి రెండు సార్లు ఆలోచించి పవన్ మాట్లాడాలని హితవుపలికారు. ఈ దేశంలో ఎవరైనా ఎక్కడైనా పోటీ చేయొచ్చని తెలిపారు. ఎక్కడైతే పోటీ చేయాలనుకుంటున్నారో ఆ ప్రాంత ప్రజల మనోభావాలు తెలుసుకోవాలని కేటీఆర్ సూచించారు. పోరాటాలు, త్యాగాలు, బలిదానాలతో తెలంగాణ సాకారమైందని కేటీఆర్ అన్నారు. 1956లో బలవంతంగా ఆంధ్ర, తెలంగాణను కలిపింది కాంగ్రెస్ అని విమర్శించారు. 1969 ఉద్యమంలో 379 మంది ప్రాణాలను బలిగొన్నది కాంగ్రెస్సే అని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమాలను కర్కశంగా అణిచివేసింది కాంగ్రెస్ అని విరుచుకుపడ్డారు. మలిదశ ఉద్యమంలో వేలాది మంది ప్రాణాలను బలిగొన్నది కాంగ్రెస్సే అని అన్నారు. తెలంగాణ కథలో నెంబర్ వన్ విలన్ కాంగ్రెస్సే అని.. తప్పని పరిస్థితుల్లో కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిందని వ్యాఖ్యానించారు. కేసీఆర్ పోరాటం, దీక్ష లేకపోతే.. తెలంగాణ వచ్చేది కాదన్నారు. కేసీఆర్ హయాంలో శాంతిభద్రతలు అద్భుతంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. తెలంగాణ కంటే ఎక్కువ అభివృద్ధి ఏ రాష్ట్రంలోనూ జరగలేదని మాజీ మంత్రి అన్నారు. కాంగ్రెస్, బీజేపీ నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా అని సవాల్ విసిరారు. అమలుకాని హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. రెండున్నరేళ్లలో కాంగ్రెస్ చేసిందేంటి అని ప్రశ్నించారు. అప్పులు చేయడంలో రేవంత్ ప్రభుత్వం రికార్డ్ సృష్టిస్తోందని అన్నారు. రెండున్నరేళ్లలో రేవంత్ ప్రభుత్వం రూ.4లక్షల కోట్ల అప్పులు చేసిందని తెలిపారు. అప్పులపై ఒక్కో మంత్రి.. ఒక్కో లెక్క చెబుతున్నారన్నారు. కరోనా కంటే కాంగ్రెస్ ప్రమాదమని ప్రజలకు అర్థమైందని కేటీఆర్ పేర్కొన్నారు.

## కర్నాటక సిఎంగా డికె శివకుమార్ ప్రమాణం

### ఉపముఖ్యమంత్రిగా జి. పరమేశ్వర్

### మొత్తం 13 మంది మంత్రుల ప్రమాణం

### సిద్ధరామయ్య, ఖర్గేల తనయులకు కేబినేట్‌లో చోటు


### కార్యక్రమానికి హాజరైన రాహుల్, ఖర్గే, వేణుగోపాల్ , రేవంత్ రెడ్డి

**బెంగళూరు,**

కర్ణాటక ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ సీనియర్ నేత డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం చేశారు. లోక్‌భవన్‌లో బుధవారం సాయంత్రం 4.05 గంటలకు ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. డీకే శివకుమార్‌తో గవర్నర్ తావర్‌చంద్ గెహ్లాట్ ప్రమాణస్వీకారం చేయించారు. ఆయనతో పాటు మరో 13 మంది ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. సిద్ధరామయ్య ప్రభుత్వంలో హోం మంత్రిగా ఉన్న జి.పరమేశ్వర కర్ణాటక ఉపముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం



చేశారు. రాజ్యాంగం మినీబుక్‌ను చేతబట్టి డీకే ప్రమాణస్వీకారం చేశారు. అంతకుముందు వేదికపై నుంచి ప్రజలకు సాష్టాంగ నమస్కారం చేశారు. తన సీనియర్ అయిన సిద్ధరామయ్యను వేదికపైనే డీకే సత్కరించారు. జి. పరమేశ్వర ఉపముఖ్యమంత్రిగా, మరో 12 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. మాజీ సీఎం సిద్ధరామయ్య కుమారుడు యతీంద్ర, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తనయుడు ప్రియాంక్ ఖర్గేకు మంత్రివర్గంలో చోటుదక్కింది. డీకే శివకుమార్ క్యాబినెట్ మంత్రులు 13 మంది చేత గవర్నర్ గెహ్లాట్ తావర్‌చందర్ గెహ్లాట్ ప్రమాణస్వీకారం చేయించారు. వీరిలో కేజీ జార్జ్, జి.పరమేశ్వర, రామలింగా రెడ్డి, కృష్ణ బైరే గౌడ, యూటీ ఖాదెర్, ఎంబీ పాటిల్, సతీశ్ జార్కిహోళి, ప్రియాంక ఖర్గే, యతీంద్ర సిద్ధరామ్యయ, లక్ష్మీ హెబ్బాల్కర్ ఉన్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, ఆపద్ధర్మ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు వీడీ సతీశన్, ఎ.రేవంత్ రెడ్డి, సుఖ్వీందర్ సింగ్ సుఖు, డీకే శివకుమార్ భార్య ఉషా శివకుమార్, కుమార్తె, పలువురు ఆధ్యాత్మిక నేతలు, విద్యార్థి, పౌరకార్మిక, రైతు ప్రతినిధులు, దళిత నేతలు, కన్నడ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## తెలంగాణలో పెట్టుబడులు, వాణిజ్యంపై ప్రధానంగా చర్చలు

### ఐటీ, ఫార్మా, గ్రీన్ ఎనర్జీ వంటి రంగాల్లో సహకారానికి అంగీకారం

### పెట్టుబడులకు పూర్తి సహకారం అందిస్తామని సీఎం రేవంత్ హామీ

### సీఎం రేవంత్‌తో దక్షిణాఫ్రికా డిప్యూటీ ప్రెసిడెంట్ భేటీ

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణ, దక్షిణాఫ్రికా మధ్య వాణిజ్య, ఆర్థిక సంబంధాలను బలోపేతం చేసే దిశగా కీలక అడుగుపడింది. బుధవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో దక్షిణాఫ్రికా డిప్యూటీ ప్రెసిడెంట్ షిపోకోసా పౌలస్ మషాటిలే బృందం సమావేశమైంది. హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిన ఈ భేటీలో ఇరుపక్షాల మధ్య పెట్టుబడులు, వాణిజ్య అవకాశాలపై ప్రధానంగా చర్చించారు. సమాచార సాంకేతికత (ఐటీ), ఫార్మా, గ్రీన్ ఎనర్జీ, విద్య, నైపుణ్యాభివృద్ధి, మెడికల్ టూరిజం వంటి కీలక రంగాల్లో పరస్పర సహకారంపై చర్చించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపే దక్షిణాఫ్రికా కంపెనీలకు, పారిశ్రామికవేత్తలకు పూర్తి మద్దతు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు (జీసీసీ) హైదరాబాద్ కేంద్రంగా మారిందని, ప్రపంచస్థాయి వైద్య సదుపాయాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయని ఆయన వివరించారు. ఈ ఏడాది డిసెంబర్‌లో జరగనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు దక్షిణాఫ్రికా ప్రతినిధి బృందాన్ని సీఎం ఆహ్వానించారు. ఈ సమావేశంలో మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర రాజనరసింహ కూడా పాల్గొన్నారు. భారత్, దక్షిణాఫ్రికా మధ్య చారిత్రక బంధం ఉందని డిప్యూటీ ప్రెసిడెంట్ మషాటిలే గుర్తుచేశారు. ఆఫ్రికన్ కాంటినెంటల్ ఫ్రీ ట్రేడ్ ఏరియా ద్వారా తెలంగాణ కంపెనీలకు విస్తృత మార్కెట్ అవకాశాలు లభిస్తాయని, ముఖ్యంగా ఫార్మా రంగంలో స్థానికంగా ఉత్పత్తి భాగస్వామ్యాలను ప్రోత్సహిస్తామని ఆయన తెలిపారు.

## తెలంగాణ పోరాటాల గడ్డ

### పోరాడితేనే తెలంగాణ వచ్చింది

### పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై గద్దర్ తనయ విమర్శలు

**హైదరాబాద్,**

తెలంగాణ మీ అయ్య జాగీరా..? అంటూ జనసేన చీఫ్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్, గద్దర్ కూతురు వెన్నెల తీవ్రంగా ఖండించారు. పవన్ కల్యాణ్ కామెంట్స్ నేపథ్యంలో వెన్నెల మాట్లాడుతూ.. పవనన్న మిమ్మల్ని ఒక నటుడిగా, గద్దరన్న అభిమానిగా తెలంగాణ ప్రజలు మిమ్మల్ని ఎప్పుడూ గౌరవిస్తూనే ఉంటారు. కానీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు మీరు మాట్లాడిన మాటలను ఒక తెలంగాణ ఆడబిడ్డగా నేను ఖచ్చితంగా ఖండిస్తున్నానన్నారు. తెలంగాణ సినిమాల్లో నటిస్తే రాలేదు.. తెలంగాణ పొత్తులకు పోతే రాలేదు. పైసలు పంచితే రాలేదు.. లాబీలు చేస్తే రాలేదు. తెలంగాణ పోరాటం ఓ సాయుధ పోరాటం. తమ రక్తం చిందించిన గడ్డగా నిలబడ్డ తెలంగాణ బిడ్డల త్యాగాల పోరాటం. తెలంగాణ ఒక ఆత్మగౌరవపోరాటం. ఎవరినీ ఒక్క బాధపెట్టకుండా.. హింసించకుండా తమను తాము ఆహూతి చేసుకున్న శ్రీకాంత్ చారియే సాక్ష్యమన్నారు. తెలంగాణ పోరాటం ఒక సాంస్కృతిక యుద్ధం. పాటలతో మాటలతో ప్రజల్లోకి వెళ్లి.. గడపగడపకెళ్లి ప్రజలను చైతన్యవంతులను చేసిన పోరాట గాథలున్న ఈ తెలంగాణ గడ్డ. మా భూములు మావి.. మా నీళ్లు మావి..మా పాలన మాది అనే నినాదంతో ప్లలెప్లలె గడప గడప త్యాగాలు చేసి సాధించుకున్న పోరాట గడ్డ. తెలంగాణ మా అయ్యల జాగీరే, రేపు మా బిడ్డల జాగీరు కూడా అంటూ వెన్నెల వ్యాఖ్యానించారు.




అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# పెట్రోల్ రేషనింగ్ పెడితేనే మేలు !

**చమురు మంటలు చల్లారేలా లేవు. ఇప్పటికే వరుసగా నాలుగుసార్లు పెట్రో ధరలను పెంచేశారు. వాణిజ్య సిలిండర్ ధరలు అమాంతంగా పైకి ఎగబాకాయి. పెట్రో సంక్షోభం ఇంకెన్నాళ్లో తెలియదు. అంతర్జాతీయం గా ముడి చమురు ధరలు పెరగడంతో భారత్ లాంటి దేశాలకు గుదిబండగా మారింది. ధరల దాడి ఇప్పట్లో ఆగేలా లేదు. పొదుపు మంత్రం పాటించిన ప్రధాని మోడీ అన్నింటా విఫలం అవుతోంది. పొదుపు ప్రభుత్వంలో కానరావడం లేదు. ధరలను అదుపు చేసే చిత్తశుద్ది కనిపించడం లేదు. పెట్రో ధరలతో అన్ని వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఉప్పులు, పప్పులు మొదలుకుని అన్నీ పెరుగుతున్నాయి. వంటనూనెల ధరలు సలసల కాగుతున్నాయి. వీటిపై సమీక్షించాల్సిన కేంద్రం మిన్నకుంది. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగినా, వాటి డిమాండ్ తగ్గడం లేదు. ఎందుకంటే ప్రతి ఒక్కరికీ పెట్రో, డీజిల్, గ్యాస్ అనివార్యం అయ్యింది. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగడంతో వినియోగదారులు వేరే సరుకుల కొనుగోలు తగ్గించి పెట్రో ఉత్పత్తులను కొనుగోలు చేస్తారు. అందుచేత పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగినప్పడు వాటి డిమాండ్ తగ్గకపోగా ఇతర సరుకుల డిమాండ్ పడిపోతుంది. దాని ఫలితంగా ఆర్థిక వ్యవస్థ మాంద్యం దిశగా అడుగులు వేస్తుంది. చమురు ఉత్పత్తుల సరఫరా ఎంతగా తగ్గితే అంతగా వాటి ధరలు పెరుగుతాయి.**

తగ్గిపోయిన సరఫరాకు తగ్గట్టు వాటి డిమాండ్ తగ్గిపోవాలంటే అంత ఎక్కువగా వాటి ధరలు పెరగాలి. అప్పుడు ఆర్థిక వ్యవస్థ అంత తీవ్రంగా మాంద్యంలో కూరుకుపోతుంది. దీనిపై ఆర్‌బిఐ గానీ, కేంద్రం కానీ సమీక్షించి చర్యలకు ఉపక్రమించడం లేదు. పశ్చిమాసియాలో సాగుతున్న




యుద్ధంతో ప్రపంచ ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్ల మార్కు దాటేసింది. ప్రజలపైకి పెరిగిన చమురు భారాలను నెట్టడం అనివార్యంగా అనుసరిస్తున్నారు. ధరలు పెంయడం మినహా మిగతా చర్యలపై కేంద్రంలోని ఏ పాలకులు ఆలోచన చేయడం లేదు. దేశ ఆర్థిక వ్యవస్థ గురించి వారి అవగాహన రాహిత్యం ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవాలి. చమురు ధరలు పెరగడం అనేది దాని సరఫరా తగ్గినందువలన సంభవించేది కాదు. నిజానికి ఇప్పుడు ఒకవైపు యుద్ధం కొనసాగుతున్నా, చమురు నిల్వలు సరఫరాను కొనసాగించగల స్థాయిలోనే ఉన్నాయి. చమురు నిల్వలకు కొరత ఏర్పడబోతుందన్న అంచనాలతో ధరలు పెంచేస్తున్నారు. సరఫరా తగ్గడం, అంతర్‌ఆజతీయంగా బ్యారెల్ ధరలు పెరగడంతో ఆ భారం ప్రజలపై నెట్టేస్తున్నారు. వాస్తవానికి ఆర్థిక మాంద్యం వల్లే చమురు సరఫరాకు, డిమాండ్‌కు మధ్య సమతూకం ఏర్పడుతుంది. పెట్రో కొరత ఏర్పడినప్పుడు విచ్చలవిడి వినయోగాన్ని అదుపు చేయాలి. ప్రధానంగా సంపన్న వర్గాల వినియోగాన్ని నియంత్రించాలి. చమురు దిగుమతులు తగ్గినప్పుడు ఆ ప్రభావం వలన వినిమయం కూడా తగ్గిపోయి, ప్రత్యామ్నాయాల వైపు దృష్టి మళ్ళి దేశీయ ఉత్పత్తుల కోసం డిమాండ్ పెరుగుతుంది. దేశ ఆర్థిక వ్యవస్థ మీద ఈ విధానం ప్రభావం చూపుతుంది. ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు పెరిగినప్పుడు దేశీయంగా పెట్రో ఉత్పత్తుల ధరలను పెంచకపోతే ఆ పెట్రో ఉత్పత్తులను దేశీయంగా ఉత్పత్తి చేసేవారు. పంపిణీ చేసేవారు నష్టపోతారు. ఆ నష్టాన్ని ప్రభుత్వం సబ్సిడీ ద్వారా భరించవచ్చు. అప్పుడు చమురు దిగుమతులకు మనం డాలర్ల రూపంలో చెల్లించవలసినది 8 శాతం పెరుగుతుంది. పెట్రో ఉత్పత్తుల రేషనింగ్ ద్వారా సంపన్నుల వినిమయాన్ని అదుపు చేస్తే అప్పుడు వారి వినిమయం వేరే ఉత్పత్తులవైపు మరలుతుంది. ఉపాధి కూడా పెరగవచ్చు. అంతే కాదు, శ్రామిక ప్రజల కొనుగోలు శక్తి, జీవన ప్రమాణాలు పడిపోకుండా నిలబడతాయి. కేవలం సంపన్నుల వినిమయాన్ని మాత్రమే రేషనింగ్ ద్వారా అదుపు చేస్తే దానివల్లే పెట్రో వినిమయం అవసరమైన మోతాదు మేరకు తగ్గిపోతుందని కూడా చెప్పలేము. ఇది అందరికీ వర్తించాలి. ఇక్కడ మోడీ ప్రకటించిన పొదుపును అందరూ పాటించేలా తప్పనిసరి చేయాలి. పెట్రో ఉత్పత్తుల ధరలను పెంచడం గాని, తద్వారా కోట్లాదిమంది ప్రజల మీద భారాలను మోపడం కాని, దేశ ఆర్థిక వ్యవస్థలో మాంద్యం పెరగడానికి దోహదపడుతుంది. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరగడంతో, తక్కిన ఉత్పత్తుల వినియోగం బాగా తగ్గిపోయింది. పైగా వినియోగదారులే పెట్రో ధరల పెంపు భారాన్ని కూడా భరించవలసి వచ్చింది. దాంతో సర్వత్రా ద్రవ్యోల్బణ పరిస్థితులు నెలకొన్నాయి. ఢిల్లీలో కాలుష్యాన్ని కంట్రోల్ చేయడానికి వాహనాలపై ఆంక్షలు విధించారు. ఇప్పుడు పెట్రోల్ కోసం కూడా ఇలా అంక్షలు విధించి ప్రజలను భాగస్వాములను చేయాలి. తగిన పద్ధతిలో కట్టుదిట్టంగా దానిని అమలు చేయడం సాధ్యమే. ఇలా చయడంతో పాటు, కాలర్ల అమ్మకాలనపైనా ఆంక్షలు విధించాలి. దీంతో పెట్రో ఆదాతో పాటు, కాలుష్యం కూడా తగ్గగలదు. ఎన్నో ప్రత్యమ్నాయ పద్దతులను అధ్యయనం చేయాల్సి ఉంది. అప్పుడే ధరల భారాన్ని ప్రజలపై పడకుండా చూడవచ్చు. నిల్వలు కరిగిపోకుండా చేయవచ్చు.

# శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి.. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 03:**

గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (ఆర్‌సెటీఐ) మంచిర్యాల శాఖ ఆధ్వర్యంలో జూట్ బ్యాగుల తయారీపై అందిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి తెలిపారు. బుధవారం ఆర్‌సెటీఐ మంచిర్యాల లో ఏర్పాటు చేసిన 14 రోజుల శిక్షణ కార్యక్రమానికి జిల్లా వయోజన విద్యా కార్యక్రమ అధికారి శ్రీనివాస్, ఆర్‌సెటీఐ సంచాలకులు ఆశిష్ వార్లే, కార్మల్ పాఠశాల ప్రిన్సిపల్ సారూప్య లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి మాట్లాడుతూ, జూట్ ఉత్పత్తుల రంగంలో ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని, ఆర్‌సెటీఐ ప్రత్యేక శిక్షకుల ద్వారా



జూట్ బ్యాగుల తయారీకి సంబంధించిన సాంకేతిక అంశాలు, నాణ్యత ప్రమాణాలు, ముడి పదార్థాల ఎంపిక, ఉత్పత్తి ప్రక్రియ తదితర అంశాలపై శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఉత్పత్తుల మార్కెటింగ్ అవకాశాలు, మార్కెటింగ్ టెక్నిక్స్, వ్యాపార నిర్వహణ, వ్యక్తిత్వ వికాసం, ఇతర నైపుణ్యాభివృద్ధి అంశాలపై కూడా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తయిన అనంతరం స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకోవాలనుకునే అభ్యర్థులకు అవసరమైన మార్గదర్శకత్వం అందించడంతో పాటు, అర్హులైన వారికి బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాలు కల్పించి ఆర్థిక అభివృద్ధికి సహకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ మనవడిని కలిసిన వెలుగుమట్ల బాధితులు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**



ఖమ్మం : వెలుగుమట్ల భూదాన భూమిలో నివాసముంటున్న పేద ప్రజల ఇల్లులను ప్రభుత్వం కూల్చిన సంగతి తెలిసినదే . బాధితుల పోరాట ఫలితంగా 311మందికి పట్టాలు ఇచ్చి ఇంకా 600 మందికి పట్టాలు ఇవ్వకుండా కాలక్షేపణ చేస్తున్న సందర్భంలో బాధితులు తమ బాధను చెప్పుకునేందుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనవడైన రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు , బుద్ధిస్ట్ నేషనల్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ , నేషనల్ సమతాదళ్ అధ్యక్షులైన భీమ్రావ్ యశ్వంత్ అంబేద్కర్ ని కలిసి వెలుగుమట్ల సంఘటన మరియు స్థానిక మంత్రులు వ్యవహరించిన తీరును వివరించారు . భీమ్రావు యశ్వంత్ అంబేద్కర్ ఇంత దుర్మార్గమైన సంఘటనకు చలించి , స్వయంగా నేనే రాష్ట్ర ముఖ్యమంత్రి వద్దకు వస్తానని వారు వినని ఎడల రాష్ట్రపతిని , ప్రధానమంత్రిని కలిసి న్యాయస్థానాలను కూడా ఆశ్రయించైనా మీకు న్యాయం చేసేంతవరకు మీ తరఫున పోరాడతానని 16వ తారీఖున వెలుగుమట్ల ప్రాంతానికి వచ్చి పరిశీలన చేస్తానని అన్నారు . ఉమ్మడితెలుగు రాష్ట్రాల ఆర్ పి ఐ పార్టీ అధ్యక్షులు మేజర్ చంద్రకాంత్ మాట్లాడుతూ ఆధిపత్య కులాలు చేసిన కుట్ర ఇది కచ్చితంగా మీ భూమిలో మీకు పక్కా ఇల్లు నిర్మించేదాకా దేశస్థాయి ఉద్యమాన్ని చేస్తామని బాధితులకు హామీ ఇచ్చారు . బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి పోడకండి రాంబాబు మాట్లాడుతూ ఇప్పటికే బాధితులు రెవిన్యూ మినిస్టర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని , రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్ల ని కలిసి తమ ఆవేదనను చెప్పుకున్నారు . ఇంకా జాప్యం ప్రభుత్వాలు చేయకూడదని తక్షణమే అధికార యంత్రాంగం బాధితులకు పక్కా భవనాలు నిర్మించేందుకు తొందర పడాలి లేకపోతే జరగబోయే ఉద్యమం రేవంత్ రెడ్డి రాజ్యాన్ని కులుస్తుందని స్థానిక మంత్రులను ఖమ్మం ప్రజలు ఓట్లతో బుద్ధి చెబుతారని అన్నారు . వెలుగుమట్లలో సంపూర్ణ వెలుగు వచ్చేంతవరకు మా ఉద్యమం కొనసాగుతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో వెలుగుమట్ల నిజనిర్ధారణ కమిటీ కన్వీనర్ కేతవరపు పాల్గొన్నారు .

# బావ్ సింగ్ ఆధ్వర్యంలో ఘనంగా మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు.



**అక్షర కలం / ఇల్లందు.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు బి ఆర్ ఎస్ పార్టీ తెలంగాణ ఉద్యమ నాయకులు మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ అజ్మీర బావ్ సింగ్ నాయక్ ఆధ్వర్యంలో మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం జిల్లా మాజీ బిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ హాజరైనారు. సింగరేణి జిఎం ఆఫీస్ దగ్గర శ్రీ సువర్చల సమేత ఆంజనేయ ఆలయంలో మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు పేరట ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు.అదేవిధంగా ఇల్లందు పట్టణం జగదాంబ సెంటర్ తల్లి తెలంగాణ విగ్రహం దగ్గర బర్త్డే కేక్ కట్ చేసి మాజీ మంత్రివర్యులకు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఉండాలని భగవంతున్ని ప్రార్థించారు. ఈ యొక్క కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు ఎస్ రంగనాథ్, అడ్వకేట్ సువర్ణపాక సత్యనారాయణ, మాజీ మండల అధ్యక్షులు శీలం రమేష్, మాజీ బిఆర్ఎస్ పార్టీ టౌన్ వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ నబీ, ఎస్.కె ఘాజి, మాజీ మండల అధ్యక్షులు దేరంగుల పోశం, మూలగుండ్ల ఉపేందర్ రావు,లలిత్ కుమార్ పాసి,అజ్మీర రాంబాబు గుగులోత్ సోమన్న, అజ్మీర రామదాసు, రమేష్, సునీల్, శ్రీకాంత్, భూక్యా రాంజీ, తాండ్ర నాగరాజు, సదరం మహేష్, చిన్నారి బోడ రమేష్ ,బానోతు జోగ్య, ఫైనాన్స్ ఇమ్రాన్, పరికపల్లి రవి గౌడ్, రాచపల్లి శ్రీను, వస్రం గోల్డ్ ఇమ్రాన్, టీజీపీకే జాఫర్, పోతిరెడ్డి సారంగపాణి, రామ్ లాల్ పాసి, అజ్మీర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో తొమ్మిదికేజిల ఐదు వందల గ్రాముల గంజాయి పట్టివేత.



**అక్షర కలం./ భద్రాచలం**

గురువారం రోజున ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి.జనార్ధన్ రెడ్డి,అసిస్టెంట్ కమిషనర్ జి.గణేష్,ఈఎస్.కే.తిరుపతి,ఆదేశాల మేరకు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్ఐ.సిహెచ్.శ్రీ హరి రావు,మరియు సిబ్బందికలిసికూనవరంనుంచిభద్రాచలం వెళ్లే రోడ్డు నందు గల ఇసుక రీచ్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వచ్చుచున్న రెండు వాహనాలను ఆపి తనిఖీ చేయగా మొదటి వాహనం యమహా మీ15 (౧+ 03 జ 2091)ని ఆపి తనిఖీ చేయగాదానిలోనాలుగుకేజీలమూడు వందల గ్రాముల ఎండుగంజాయి లభ్యమైంది.ఇట్టి గంజాయి ని ూా1) భానోత్.వీరేందర్,నా/శీ. వీరన్న,=/శీ. మామిళ్ళగూడెం,ఖమ్మం జిల్లా ూా2) గుత్తికొండ.యశ్వంత్,నా/శీ. రాము =/శీ రమణ గుట్ట,ఖమ్మం జిల్లా లు సీలేరునుండిఖమ్మంజిల్లాకుతరలిస్తూ పట్టుబడినారు.తదుపరి రెండవ వాహనం హోండా షైన్ (ూ 04 జు= 2054)ని ఆపి తనిఖీ చేయగా దానిలో ఐదు కేజీల రెండు వందల గ్రాముల ఎండు గంజాయి లభ్యమైంది.ఇట్టి గంజాయి ని ూా3) షేక్ ఖాసీం,నా/శీ. మౌలాలి, =/శీ. లెనిన్ నగర్,ఖమ్మం జిల్లాూా4) షేక్ అమీర్,నా/శీ. మౌలాలి,=/శీ పాండురంగాపురం,ఖమ్మం జిల్లా లు సీలేరునుండిఖమ్మంజిల్లాకుతరలిస్తూ పట్టుబడినారు.ఈ మొత్తంరెండు వాహనాలలోలభ్యమైనత ొమ్మిదికేజీలఐదువందలగ్రాములఎండుగంజాయిని,రెండు వాహనాలను మరియు రెండు సెల్ ఫోన్ (వీటి మొత్తంవిలువ ఆరు లక్షల ఇరవై వేల రూపాయలు) లనుతదుపరివిచారణని మిత్తంభద్రాచలంఎక్సైజ్.స్టేషన్లోఅ ప్పగించడమైనది.ఇట్టితనిఖీ లలోహెడ్.కానిస్టేబుల్ ఖలీల్ అహ్మద్,జమాల్ షరీఫ్, కానిస్టేబుల్స్ శివకుమార్,నాగరాజు, ప్రసన్నకుమార్,ఉపేందర్.లుపాల్గొన్నారు. ఏదైనా గంజాయి మరియు మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం ఉన్నచో టోల్ ఫ్రీ నెంబర్ 18004252523కుసమాచారంఅందించగలరని మీ వివరాలు గోప్యంగా ఉంచబడతాయనిఎస్ఐతెలియజేశారు.

# ఇందిరమ్మలబ్ధిదారులకుఇంటిపట్టాలను అందజేసిన ఎంఎల్ఎ,డా,,తెల్లం.వెంకట్రావు .

**అక్షర కలం / భద్రాచలం**



చర్ల మండలంలో కలివేరు గ్రామంలో ఇందిరమ్మఇంటిపట్టాలనుఇరవైఐదు మందికి, పెద్ద మిడిసిలేరు గ్రామంలో ఇరవై మూడు మంది లబ్ధిదారులకు మిగిలిన డబల్ బెడ్ రూం ఇల్లును ఇందిరమ్మ ఇండ్లు మార్చి పట్టాలను అందజేసినస్థానికఎమ్మెల్యేడా,,తెల్లం.వె ంకట్రావు,మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మఇండ్లుపేదలపాలిటవరంగా మారాయి.పేదవారి సొంతింటికల నెరవేరుతున్నసందర్భంగాలబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఆనందంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎనుమల.రేవంత్ రెడ్డి, కి ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ భట్టి విక్రమార్క, కి రెవెన్యూ – గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు శ్రీ పొంగులేటి.శ్రీనివాసరెడ్డి, కి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం.వెంకట్రావు,కి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.అనంతరం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం.వెంకట్రావు,ని శాలువాతో సత్కరించిన లబ్ధిదారుల కుటుంబ సభ్యులు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్.పార్టీనాయకులు,కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు,యూత్ నాయకులుతదితరులుపాల్గొన్నారు.

# రైతాంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏ ఐ యు కె ఎస్ ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతిపత్రం అందజేత.

**అక్షర కలం / ఇల్లెందు.**





వ్యవసాయ కూలీలు, రైతాంగం ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోరుతూ ఏఐయుకేఎస్ (అఖిల భారత ఐక్య రైతు సంఘం) ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో ఇల్లందు మండల తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఏఐయూకేఎస్ జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న మాట్లాడుతూ రైతులకు అన్యాయంగా విధించిన రుణాలు, వడ్డీలు రద్దు చేయాలనీ, సబ్సిడీపై రైతాంగానికి వ్యవసాయ పనిముట్లు అందజేయాలని, సీజన్ సమీపిస్తున్నందున అవసరమైన ఎరువులు, నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని, నకిలీ విత్తనాలు నియంత్రించాలని కోరారు. పంటలకు చట్టబద్ధమైన కనీస మద్దతు ధర (మీస్రా) అమలు చేయాలనీ, రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలనీ, పంట నష్టపోయిన రైతులకు తగిన పరిహారం చెల్లించాలనీ, రైతు, వ్యవసాయ కూలీల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలనీ కోరారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఏఐయుకేఎస్ మండల కమిటీ నాయకులు బానోత్ వీరన్న, ఇర్ప వెంకన్న, చిత్తులూరి బాలస్వామి, మోడెం రాంబాబు, బండి నారాయణ, వజ్జా వీరభద్రం, శ్రీరామ్ సంపత్, భూక్య శీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ సైకిల్ దినోత్సవం విజయవంతం ;

**– తీలేరు గ్రామంలో ఘనంగా కార్యక్రమాలు ;**


**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, జూన్,03)**

నారాయణపేట జిల్లా, మరికల్ మండలంలోని, తీలేరు గ్రామంలో ప్రపంచ సైకిల్ దినోత్సవం (వరల్డ్ బైస్కిల్ డే) సందర్భంగా మై భారత్, ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ, మరియు క్రీడా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమాన్ని ప్రారంభించే ముందు పర్యావరణ పరిరక్షణకు ప్రతీకగా మొక్కలు నాటి హరిత సందేశాన్ని అందించారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న లినారాయణపేట జిల్లా డిసిసి అధ్యక్షులు కె.ప్రశాంత్ కుమార్ రెడ్డి , సైకిల్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, "సైకిల్ వినియోగం ఆరోగ్యకరమైన జీవన విధానానికి దోహదపడటమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. యువత క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ ప్రతిరోజూ కొంత సమయాన్ని శారీరక వ్యాయామానికి కేటాయించాలి" అని సూచించారు.అలాగే, క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగించి క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం మరియు నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.అనంతరం యువకులతో కలిసి కొద్దిసేపు వాలీబాల్ ఆడి యువతలో ఉత్సాహాన్ని నింపారు.ఈ కార్యక్రమంలో మై భారత్ నారాయణపేట జిల్లా కోఆర్డినేటర్ అనిల్ గౌడ్ , నరేష్ గౌడ్ , జగదీష్ గౌడ్ , అప్పంపల్లి సర్పంచ్ కళ్యాణి అనిల్ కుమార్ రెడ్డి , తీలేరు ఉపసర్పంచ్ అశోక్ , మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు గారు, యూత్ నాయకులు శీను గారు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం యువతలో ఆరోగ్య చైతన్యం, క్రీడాస్ఫూర్తి, పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన పెంపొందించడంలో విశేష పాత్ర పోషించింది.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట



# కెనడా క్రికెట్ బోర్డుకు ఐసీసీ
# ఊహించని షాక్

కెనడా క్రికెట్ బోర్డుకు ఐసీసీ ఊహించని షాక్ ఇచ్చింది. ఆ దేశ క్రికెట్ బోర్డులో చోటుచేసకున్న పరిపాలనా లోపాలు, అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఐసీసీ కఠిన నిర్ణయం తీసుకుంది. క్రికెట్ కెనడాకు అందాల్సిన నిధులను రాబోయే 6 నెలల పాటు నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గత కొంతకాలంగా కెనడా క్రికెట్ పాలనలో జరుగుతున్న అంతర్గత వివాదాలు, ఐసీసీ నిబంధనల ఉల్లంఘనలపై జరిపిన విచారణల అనంతరం ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతానికి ఈ నిర్ణయం వల్ల కెనడా క్రికెట్ మ్యాచ్ లపై తక్షణ ప్రభావం పడకపోయినప్పటికీ.. ఆర్థికంగా ఆ బోర్డు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదం ఉంది.కెనడా క్రికెట్ బోర్డు పూర్తిగా ఐసీసీ ఇచ్చే నిధులపైనే ఆధారపడి నడుస్తోంది. కెనడా క్రికెట్ బోర్డు వార్షికాదాయంలో దాదాపు 63 శాతం వాటా నేరుగా ఐసీసీ ఫండింగ్ ద్వారానే వస్తుంది. 2024 ఆర్థిక సంవత్సర లెక్కల ప్రకారం బోర్డు మొత్తం రాబడి సుమారు 5.7 మిలియన్ కెనడియన్ డాలర్లు (దాదాపు రూ. 40 కోట్లు) కాగా.. అందులో ఐసీసీ నుంచే ఏకంగా 3.6 మిలియన్ కెనడియన్ డాలర్లు వచ్చాయి. ఇప్పుడు ఈ నిధులన్నీ ఆరు నెలల పాటు ఆగిపోనుండటంతో బోర్డు నిర్వహణ కెనడాకు అత్యంత భారంగా మారనుంది.నిధుల నిలిపివేతకు గల ఖచ్చితమైన కారణాలను ఐసీసీ అధికారికంగా ప్రకటించనప్పటికీ.. కెనడాకు చెందిన 'ద ఫిఫ్త్ ఎస్టేట్' అనే ఇన్వెస్టిగేటివ్ ప్రోగ్రామ్ బయటపెట్టిన నిజాలు దీనికి కారణమని తెలుస్తోంది. బోర్డులో ఆర్థిక అవకతవకలు, ఐసీసీ పాలసీల ఉల్లంఘనలపై ఈ ప్రోగ్రామ్ ఒక డాక్యుమెంటరీని విడుదల చేసింది. అంతేకాకుండా గత టీ20 ప్రపంచకప్‌లో న్యూజిలాండ్‌తో కెనడా ఆడిన మ్యాచ్‌పై ఐసీసీ యాంటీ కరప్షన్ యూనిట్ (ఏసీయూ) ప్రస్తుతం దర్యాప్తు చేస్తోంది. మరోవైపు, కెనడా మాజీ కోచ్ ఖుర్రం చౌహాన్ మాట్లాడిన ఒక ఆడియో లీక్ అవ్వడం కూడా బోర్డును మరింత ఇరకాటంలో పడేసింది. జాతీయ జట్టు సెలక్షన్‌లో కొందరు నిర్దిష్ట ఆటగాళ్లనే ఎంపిక చేయాలంటూ బోర్డు సీనియర్ అధికారులు తనపై ఒత్తిడి తెచ్చారని, మ్యాచ్ ఫిక్సింగ్ ప్రయత్నాలు కూడా జరిగాయని ఆ ఆడియోలో ఆయన ఆరోపించడం సంచలనంగా మారింది.  ఈ వివాదాలపై కెనడా క్రికెట్ మీడియా మేనేజర్ జిమ్మీ శర్మ స్పందిస్తూ.. ప్రస్తుత బోర్డుకు ఇవన్నీ గత పాలకులు చేసిన తప్పుల వల్ల వారసత్వంగా వచ్చాయని వెల్లడించారు. బోర్డులో ఉన్న పరిపాలనా లోపాలు, ఆర్థిక నియంత్రణ లోపాలను సరిదిద్దడానికి తాము పూర్తిగా కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ఐసీసీ గానీ, కెనడా క్రికెట్ బోర్డు గానీ ఈ సస్పెన్షన్‌పై ఇంకా పూర్తి స్థాయి అధికారిక ప్రకటనలు విడుదల చేయాల్సి ఉంది.


# గేల్ రికార్డు
# బద్దలు కొడతా..

ఐపీఎల్ 2026 సీజన్లో రాజస్థాన్ రాయల్స్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ తన అద్భుతమైన బ్యాటింగ్‌తో అదరగొడుతున్నాడు. లీగ్ దశలో ప్రపంచ స్థాయి బౌలర్లను కూడా ఊచకోత కోస్తూ తన జట్టును ప్లేఆఫ్స్ చేర్చడంలో ఈ బీహార్ కుర్రోడు కీలక పాత్ర పోషించాడు. ముంబై ఇండియన్స్ జట్టుతో జరిగిన డూ ఆర్ డై మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ గెలిచి టాప్–4లో అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఆరెంజ్ క్యాప్ రేసులో దూసుకుపోతున్న వైభవ్ సూర్యవంశీ.. తాజాగా క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచే ఓ కీలక ప్రకటన చేశాడు. టీ20 క్రికెట్ చరిత్రలోనే ఎవరికీ సాధ్యం కాని రీతిలో డబుల్ సెంచరీ బాదుతానని వైభవ్ సూర్యవంశీ ధీమా వ్యక్తం చేశాడు. ఇటీవల ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ కెవిన్ పీటర్సన్ హోస్ట్ చేస్తున్న 'ది స్విచ్' అనే టాక్ షోలో వైభవ్ సూర్యవంశీ పాల్గొన్నాడు. ఈ సందర్భంగా పీటర్సన్‌తో మాట్లాడుతూ.. యూనివర్స్ బాస్ క్రిస్ గేల్ ఐపీఎల్‌లో నెలకొల్పిన ఒకే ఇన్నింగ్స్‌లో అత్యధిక పరుగుల (175లి) ఆల్‌టైమ్ రికార్డును తాను బద్దలు కొట్టాలనుకుంటున్నట్లు వెల్లడించాడు. "నాకు టీ20 క్రికెట్‌లో 200 పరుగులు చేయాలని ఉంది. నేను గనుక ఒక మ్యాచ్‌లో పూర్తి 20 ఓవర్లు క్రీజులో నిలబడి బ్యాటింగ్ చేయగలిగితే.. కచ్చితంగా క్రిస్ గేల్ రికార్డును దాటి డబుల్ సెంచరీ మార్క్‌ను అందుకుంటాను" అని వైభవ్ సూర్యవంశీ అత్యంత నమ్మకంతో స్పష్టం చేశాడు. 2013 ఐపీఎల్ సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున గేల్ చేసిన 175 పరుగుల రికార్డు ఇప్పటివరకు పదిలంగా ఉంది.ఈ సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఓపెనర్‌గా బరిలోకి దిగుతున్న వైభవ్ సూర్యవంశీ అద్భుతమైన ప్రదర్శనతో ఆకట్టుకుంటున్నాడు. ఇప్పటివరకు ఆడిన 14 మ్యాచ్‌ల్లో 41.64 సగటుతో, ఏకంగా 232.27 అనే అద్భుతమైన స్ట్రైక్ రేట్‌తో 583 పరుగులు సాధించాడు. ఇందులో ఒక సెంచరీ (హైదరాబాద్‌పై 103 పరుగులు) తో పాటు 3 హాఫ్ సెంచరీలు కూడా ఉన్నాయి. ప్రస్తుతం ఆరెంజ్ క్యాప్ రేసులో 5వ స్థానంలో ఉన్న వైభవ్.. లీగ్ దశలో అత్యధిక స్ట్రైక్ రేట్ కలిగిన టాప్–5 బ్యాటర్లలో నంబర్ వన్‌గా నిలిచాడు. సిక్సర్ల సునామీతో మైదానాన్ని హోరెత్తిస్తున్న వైభవ్ సూర్యవంశీ.. ఈ సీజన్‌లో ఇప్పటివరకు అత్యధిక సిక్సర్లు బాదిన బ్యాటర్‌గా కూడా రికార్డు సృష్టించాడు. కేవలం 14 మ్యాచ్‌ల్లోనే అతను 53 భారీ సిక్సర్లు కొట్టాడు. 2012లో క్రిస్ గేల్ ఒకే ఐపీఎల్ సీజన్‌లో నమోదు చేసిన అత్యధిక సిక్సర్ల (59) రికార్డును బ్రేక్ చేయడానికి వైభవ్ కేవలం 7 సిక్సర్ల దూరంలో మాత్రమే ఉన్నాడు. మే 27న న్యూ చండీగఢ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరగబోయే 'ఎలిమినేటర్' మ్యాచ్‌లో ఈ యంగ్ సెన్సేషన్ ఎలాంటి విధ్వంసం సృష్టిస్తాడో అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.






అక్షరకలం
తెలుగు దినపత్రిక



# సినిమా
CINEMA




# పొలాచ్చిలో చిరు
# మూవీ షూటింగ్

కథానాయకుడు చిరంజీవి.. దర్శకుడు బాబీ కలయికలో ఓ సినిమా రూపొందుతోంది. 'వాల్తేరు వీరయ్య' విజయం తర్వాత వీళ్లిద్దరి నుంచి రానున్న రెండో చిత్రమిది. కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కె. నారాయణ నిర్మిస్తున్నారు. అనస్వర రాజన్ కీలక పాత్ర పోషిస్తోంది. ఈ సినిమా పొల్లాచ్చిలో కొత్త షెడ్యూల్‌ను ప్రారంభించుకోనుందని తెలిసింది. దాదాపు రెండు వారాలకు పైగా సాగే ఈ షెడ్యూల్‌లో చిరుపై కీలక సన్నివేశాలు తెరకెక్కించనున్నట్లు సమాచారం. ఇది మాస్ అంశాలతో నిండిన పవర్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా సిద్ధమవుతోంది. దీంట్లో చిరంజీవి పాత్ర రెండు కోణాల్లో కనిపించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాకి తమన్ సంగీతమందిస్తుండగా.. విజయ్ కార్తీక్ కన్నన్ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు.

# అరసన్‌లో
# ప్రియాంక అరుల్ మోహన్

వైవిధ్యమైన పాత్రలు పోషిస్తూ.. దక్షిణాది ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకుంటోంది అందాల తార ప్రియాంక మోహన్. గతేడాది 'ఓజీ'తో అలరించిన ఈమె.. ఈ ఏడాది 'మేడ్ ఇన్ కొరియా'తో ప్రశంసలు దక్కించుకుంది. ఇప్పుడు ఓ కొత్త చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. హీరో శింబు ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'అరసన్'. వెట్రిమారన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో విజయ్ సేతుపతి ప్రతినాయకుడిగా కీలక పాత్ర పోషిస్తున్నారు. తాజాగా ఈ సినిమాలో కథానాయికగా ప్రియాంక మోహన్‌ను ఎంపిక చేసే పనిలో పడిందట చిత్రబృందం. ప్రస్తుతం ఈ విషయంపైనే చర్చలు జరుగుతున్నాయని, త్వరలో దీనిపై అధికారిక ప్రకటన వెలువడనుందని ప్రియాంక సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఆమె '666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్'తో పాటు కవిన్ సరసన మరో చిత్రంలో నాయికగా బిజీగా ఉంది.





# వ్యక్తిత్వ హననం చేసే ట్రోల్స్
## ట్రోల్ చేస్తున్న వారిపై మాధురి మండిపాటు

సామాజిక మాధ్యమాల్లో ట్రోలింగ్ చేస్తున్న వారిపై మండిపడ్డారు బాలీవుడ్ సీనియర్ నటి మాధురి దీక్షిత్. ఆమె, కథానాయిక త్రిప్తి దిమ్రీ, ధర్ణ దుర్గా ప్రధానపాత్రల్లో తెరకెక్కిన చిత్రం 'మా బెహెన్'. ఈ నెల 5న ఓటీటీ వేదికగా ప్రసారం కానుంది. ఈ నేపథ్యంలోనే మాధురి, త్రిప్తి ఓ ఇంటర్వ్యూలో సామాజిక మాధ్యమాల్లో నటీమణులపై వస్తున్న ట్రోల్స్ గురించి తమ వ్యక్తిగత అభిప్రాయాల్ని పంచుకున్నారు.ఐశ్వర్య 20 ఏళ్లుగా కేన్స్ చిత్రోత్సవాలకు హాజరవుతున్నారు. దేశం మొత్తానికి గర్వ కారణంగా నిలిచిన వ్యక్తి ఆమె. అలాంటి ఆమెను దుస్తులు, ఆకృతి లాంటి ఇతరత్రా వ్యక్తిగత విషయాల్లో జోక్యం చేసుకుని మరి వ్యాఖ్యలు చేస్తున్నారు. అలా చేసి ఆమె స్థాయిని తగ్గించలేరు. అలాంటి వ్యక్తులపై ట్రోల్స్ చేసేవారు నేటి యువతకు ఎలాంటి సందేశం ఇస్తున్నారో గ్రహించాలని అనుకుంటున్నాను. మీ విలువ మీ రూపం పై ఆధారపడి ఉంటుంది, విజయాలపై కాదు అనే సందేశం ఇస్తున్నారా? ఇది పూర్తిగా తప్పుదోవ పట్టించే సందేశం. ఇది వరకు కూడా ఇలాంటివి ఉండేవి కానీ, ఇప్పుడు ప్రతి చిన్న విషయాన్ని కంటెంట్‌గా మార్చుతున్నారు. ఇది కొంచెం చికాకుగా అనిపించినా.. నేటి వాస్తవమిదే' అన్నారు. త్రిప్తి మాట్లాడుతూ.. 'ఇంట్లో కూర్చుని ఇతరులపై వ్యాఖ్యలు చేయడం చాలా సులభం. కానీ, వారి స్థానంలో ఉండి ఆలోచిస్తే దాని వెనుక పడిన కష్టం గురించి తెలుస్తుంది. అనన్య లేదా ఐశ్వర్య అయినా.. వారిద్దరూ తమ జీవితంలో చాలా కష్టపడ్డారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# ఐజేయూ నల్లగొండ జిల్లా కమిటీలో చిట్యాల జర్నలిస్టులకు స్థానం







**అక్షర కలం : చిట్యాల**

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐ జె యు) నల్లగొండ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక నకిరేకల్ నియోజక వర్గ కేంద్రం లో బుధవారం జరిగింది. ఈ కార్యవర్గం లోకి చిట్యాల కు చెందిన ఇరువురు సీనియర్ జర్నలిస్టులను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. జిల్లా నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణలు ప్రకటించారు. జిల్లా ఉపాధ్యక్షులుగా చిట్యాల కు చెందిన ఏళ్ల బయన్న, సహాయ కార్యదర్శిగా పెద్ది నరేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గతంలో వీరు జిల్లా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షునిగా, సహాయ కార్యదర్శిగా పనిచేయడం జరిగింది. ఎన్నికైన వీరికి పలువురు అభినందనలు తెలియజేశారు.

# 4 విడతలు.... 48 డివిజన్ల వార్డు సభలను విజయవంతం చేయండి

## మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర పిలుపు

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన – – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రత్యేక వార్డు సభలను నిర్వహించనున్నారు. ఈ సభల నిర్వహణ, ముందస్తు



ఏర్పాట్లపై మున్సిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో మున్సిపల్ కమిషనర్ బి. శరత్ చంద్ర బుధవారం సెక్షన్ హెడ్‌లు, వార్డు అధికారులు, పర్యవేక్షణ అధికారులు,



శానిటరీ జవాన్లతో కీలక సమీక్ష సమావేశం నిర్వహించారు.?ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, మున్సిపాలిటీలోని మొత్తం 48 డివిజన్లలో నాలుగు విడతలుగా ఈ ప్రత్యేక వార్డు సభలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు ప్రకటించారు.

**షెడ్యూల్ ఖరారు...**

మొదటి విడత నేడు 12 డివిజన్లు,
రెండవ విడత ఆరవ తేదీన 12 డివిజన్లు,
మూడవ విడత ఎనిమిదవ తేదీన 12 డివిజన్లు,
నాల్గవ విడత పదవ తేదీన 12 డివిజన్లు

ప్రతి వార్డు అధికారి తమకు కేటాయించిన డివిజన్లలో స్థానిక ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాలు అమృత్ మిత్ర గ్రూపులు, స్థానిక ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ఈ సభలను విజయవంతం చేయాలని కమిషనర్ ఆదేశించారు.

**-ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణే ధ్యేయం...**

ఈ వార్డు సభల ద్వారా ప్రజలకు పలు కీలక అంశాలపై విస్తృత అవగాహన కల్పించనున్నట్లు కమిషనర్ తెలిపారు. ?సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్--2026 ప్రకారం తడి, పొడి, శానిటరీ, ప్రత్యేక సంరక్షణ చెత్తను నాలుగు రకాలుగా వేరు చేయడంపై అవగాహన.

**ఈ-వేస్ట్ (ఎలక్ట్రానిక్ వ్యర్థాలు) శాస్త్రీయ నిర్వహణ.**

రాబోయే వర్షాకాల సన్నద్ధత, డ్రైనేజీల శుభ్రత, నీటి నిల్వలు లేకుండా చూసుకోవడం. తాగునీటి సరఫరా మెరుగుదల, వీధి దీపాల నిర్వహణ, మొక్కల పెంపకం మరియు వర్షపు నీటి సంరక్షణ. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి తగిన కార్యాచరణ రూపొందించడమే ఈ వార్డు సభల ముఖ్య ఉద్దేశ్యం. నగర ప్రజలందరూ తమ తమ డివిజన్లలో జరిగే సభలకు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సమీక్షా సమావేశంలో సహాయ నగర ప్రణాళికాధికారి జె. కృష్ణవేణి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. అశోక్ కుమార్, అసిస్టెంట్ ఇంజనీర్లు ఎం. ఆసిమ్ బాబా, టి. ప్రవీణ్, కార్యాలయ సిబ్బంది, వార్డు అధికారులు, పర్యవేక్షణ అధికారులు, శానిటరీ జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ జిల్లా చిన్న పత్రికల సంఘం కమిటీ ఎన్నిక



**అక్షరకలం నల్గొండ**

టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా మహాసభ నకిరేకల్ లో బుధవారం నిర్వహించారు. ఈ మహాసభలో జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి నల్లగొండ జిల్లా చిన్న పత్రికల సంఘం జిల్లా కమిటీని ప్రకటించారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా గంగాధర వెంకటేశ్వర్లు,జిల్లా అధ్యక్షులుగా అబ్బోజు మదనాచారి, జిల్లా ఉపాధ్యక్షులుగా ఇమ్మడి పాక వెంకన్న, గుడిపాటి శ్రీనివాసులు, ఎండి. షరీఫ్ బాబు,జిల్లా ప్రధాన కార్యదర్శిగా పిట్టల రామకృష్ణ, సహాయ కార్యదర్శులు గా కే. జగదీశ్వర చారి, ఎన్ కృష్ణారావు, మహమ్మద్ యజాసోద్దీన్, జిల్లా కోశాధికారి గా పొట్టుముత్తు అశోక్, కార్యవర్గ సభ్యులుగా ఏ.శంకర్ రెడ్డి, కుదుస్, గౌరవ సలహాదారులు కంది సూర్యనారాయణ ఎన్నికైనట్టు మహాసభలో ప్రకటించారు.

# జూన్ 2 నుండి 12 వరకు ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక ముగింపు వారోత్సవాలు



**అక్షర కలం: చిట్యాల**

నల్గొండ జిల్లా చిట్యాల పురపాలక సంఘం పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" (99 రోజుల కార్యాచరణ) ముగింపు వారోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సర్వం సిద్ధం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సచివాలయంలోని వివిధ విభాగాల ఉన్నతాధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ఆదేశాల మేరకు జూన్ 2 నుండి 12 వరకు ఈ ముగింపు వారోత్సవాలు నిర్వహించనున్నారు.?ఈ కార్యక్రమాల నిర్వహణపై మున్సిపల్ చైర్‌పర్సన్ పందిరి గీత ఆధ్వర్యంలో కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది మరియు మెప్మా సిబ్బందితో ఒక ఉన్నత స్థాయి సన్నాహక సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ?ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం చిట్యాల పట్టణంలోని వివిధ వార్డులలో ప్రజల భాగస్వామ్యంతో వార్డు సభలను నిర్వహించనున్నారు. ఈ సభలు క్రింది తేదీలలో జరగనున్నాయిజూన్ 4 నుండి జూన్ 10 వరకు ముగింపు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ పాలకవర్గం తెలియజేశారు...

## దేవరకొండలో హరీష్ రావు జన్మదిన వేడుకలు

**అక్షరకలం దేవరకొండ**

రాజకీయాల్లో నిబద్ధతకు నిదర్శనం, నిస్వార్థ సేవకు చిరునామా బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ నాయక్ కొనియాడారు. బుధవారం దేవరకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో హరీష్ రావు జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిత్యం ప్రజల శ్రేయస్సు కోసమే పరితపించే నాయకుడు హరీష్ రావు అని, ఆయన ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు



కేతావత్ భిల్యా నాయక్, కౌన్సిలర్లు వీరమోని అంజి గౌడ్, రూప్లా నాయక్, పొట్ట మురళి, పొట్ట మధు, ముత్యాల రవికుమార్, పులిజాల భవాని, బీఆర్ఎస్వీ నాయకులు వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, మాజీ సర్పంచులు తులసిరామ్, హరికృష్ణ, కిషన్ నాయక్, గాజుల రాజేష్, జనీబాబా, ఖలీద్, చంద్రమౌళి, రాములు యాదవ్, సత్యనారాయణ, ఇలియాస్ పటేల్, జమీర్ బాబా, సైదులు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# దిండి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

## ఒకదానికొకటి వెనుక నుండి ఢీకొన్న మూడు డీసీఎంలు గొర్రెల కాపరి దుర్మరణం.. 300 గొర్రెలు మృతి స్థలాన్ని, ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యేలు బాలునాయక్, బీర్ల ఐలయ్య, కార్పొరేషన్ చైర్మన్ సరిత

**అక్షరకలం దేవరకొండ**

నల్లగొండ జిల్లా దిండి మండలం పరిధిలో బుధవారం తెల్లవారుజామున అత్యంత ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఒకదానికొకటి వెనుక నుండి మూడు డీసీఎం వాహనాలు బలంగా ఢీకొన్న దుర్ఘటనలో ఓ గొర్రెల కాపరి అక్కడికక్కడే దుర్మరణం పాలవగా, సుమారు 300 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. మృతుడి కుటుంబ సభ్యులకు స్వల్ప గాయాలయ్యాయి. ఈ సంఘటన స్థానిక అటవీ ప్రాంత రహదారిపై తీవ్ర విషాదాన్ని నింపింది.స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ నియోజకవర్గం కోడేరు మండల కేంద్రానికి చెందిన గొర్రెల కాపరి ఎగ్గెంశెట్టి ఎల్లయ్య (45) తన భార్య, పిల్లలు, ఇతర గొర్రెల కాపరులతో కలిసి కొన్ని నెలల క్రితం గొర్రెలను మేపడానికి ఆంధ్ర ప్రాంతానికి వలస వెళ్లారు. అక్కడ మేత ముగియడంతో తిరిగి తమ స్వగ్రామానికి చేరుకోవడానికి





మూడు డీసీఎం వాహనాలలో గొర్రెలను లోడ్ చేసుకుని ప్రయాణమయ్యారు. ఈ క్రమంలో బుధవారం నల్లగొండ జిల్లా దిండి మండలం ఎర్రగుంటపల్లి గ్రామ పరిధిలోకి రాగానే, ముందు వెళ్తున్న వాహనాన్ని వెనుక వస్తున్న డీసీఎంలు ఒకదానికొకటి సిరీస్‌గా బలంగా ఢీకొట్టాయి.ఈ తీవ్రమైన ప్రమాదంలో వాహనంలో ఉన్న గొర్రెల కాపరి ఎల్లయ్య తీవ్ర క్షతగాత్రుడై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. డీసీఎంలలో కిక్కిరిసి ఉన్న సుమారు 300 గొర్రెలు వాహనాల ఇనుప బాడీల మధ్య నలిగిపోయి, ఊపిరాడక చనిపోయాయి. ప్రమాద సమయంలో వాహనంలోనే ఉన్న ఎల్లయ్య భార్యాపిల్లలకు స్వల్ప గాయాలయ్యాయి.కాగా ప్రమాద విషయం తెలియగానే దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ బాలునాయక్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, తెలంగాణ గొర్రెలు,మేకల పెంపకదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ సరిత, కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎగ్గే మల్లేష్, క్యామ మల్లేష్ తదితరులు తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి, స్థానిక పోలీసులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని, అక్కడ పోస్టుమార్టం నిమిత్తం ఉంచిన ఎల్లయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న మృతుడి భార్య, పిల్లలను ఓదార్చి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎగ్గే మల్లేష్ మాట్లాడుతూ.. ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన పేద కురుమ కుటుంబానికి సంఘం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కురుమ సంఘం తరఫున బాధిత కుటుంబానికి తక్షణ సహాయం కింద రూ. 1,00,000 (లక్ష రూపాయలు) నగదు ఆర్థిక సాయాన్ని అందజేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం ఎమ్మెల్యేలు బాలునాయక్, బీర్ల ఐలయ్య, కార్పొరేషన్ చైర్మన్ సరిత విలేకరులతో మాట్లాడుతూ.. జీవనోపాధి కోసం వలస వెళ్లి తిరిగి వస్తూ ప్రమాదానికి గురికావడం అత్యంత బాధాకరమన్నారు. మృతుడి కుటుంబానికి మరియు గొర్రెలను కోల్పోయిన పెంపకదారులకు ప్రభుత్వం నుండి వీలైనంత త్వరగా గరిష్టంగా ప్రభుత్వ సహాయం, ఎక్స్‌గ్రేషియా అందేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగే వరకు తాము వెన్నంటి ఉంటామని స్పష్టం చేశారు.

# గొర్రెల కాపరి ఎల్లయ్య మృతి తీవ్ర దిగ్భ్రాంతికరం

## ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ డిండి మండలం బ్రాహ్మణపల్లి ఘటన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్‌పర్సన్ బాధిత కుటుంబానికి యాదవ సంఘం తరఫున రూ.1 లక్ష తక్షణ సాయం

**అక్షరకలం దేవరకొండ**

డిండి మండలం బ్రాహ్మణపల్లి గ్రామ శివారులో జరిగిన విషాదకర ఘటనలో నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండల కేంద్రానికి చెందిన గొర్రెల కాపరి ఎల్లయ్యతో పాటు 136 గొర్రెలు మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు.బుధవారం తెల్లవారుజామున జరిగిన ఈ ప్రమాద ఘటన గురించి సమాచారం అందిన వెంటనే ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, గొర్రెలు, మేకల అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ సరిత-తిరుపతయ్య, కార్పొరేషన్ డైరెక్టర్ క్యామ మల్లేష్‌లతో కలిసి ఘటన స్థలానికి చేరుకున్నారు. అక్కడ మృతి చెందిన గొర్రెలను, ప్రమాద తీవ్రతను వారు పరిశీలించారు.

**మంత్రి జూపల్లితో ఫోన్ సంభాషణ..**

అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చారు. ఈ సందర్భంగా బాధితుల స్వస్థల నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావుతో ఎమ్మెల్యే బాలు నాయక్ ఫోన్‌లో మాట్లాడారు. ప్రమాద వివరాలను మంత్రికి వివరించి, తీవ్రంగా నష్టపోయిన బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున తగిన న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

**-దేవరకొండ ఆస్పత్రిలో నివాళులు..**

మృతుడు ఎల్లయ్య పార్థివ దేహాన్ని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా.. ఎమ్మెల్యేలు, అధికారులు అక్కడికి చేరుకుని ఎల్లయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి తక్షణ సహాయంగా యాదవ సంఘం తరఫున రూ. 1 లక్ష ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

ప్రభుత్వం తరఫున బాధితులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ.. గొర్రెల కాపరులు తమ జీవనాధారమైన గొర్రెలకు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ (భీమా) చేయించుకోవాలని సూచించారు. తద్వారా ఇలాంటి అనుకోని ప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఆర్థిక భద్రత లభిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, యాదవ సంఘం ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

## సబ్సిడీ జీలుగు విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

**--కోదాడ పిఏసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి**



**అక్షరకలం కోదాడ**

కోదాడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో బుధవారం రైతులకు రాయితీపై జీలుగు విత్తనాలను పంపిణీ చేశారు. పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి రైతులకు విత్తన బస్తాలను అందజేసి మాట్లాడారు. వానాకాలం సీజన్ ప్రారంభం అవుతున్న నేపథ్యంలో పచ్చిరొట్ట ఎరువుగా ఉపయోగపడే జీలుగు విత్తనాలను ప్రభుత్వం 50 శాతం సబ్సిడీతో అందిస్తోందన్నారు. 30 కేజీల బస్తాకు రాయితీ పోగా రైతులు తమ వాటా కింద రూ. 2452 చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. విత్తనాలు కావలసిన రైతులు తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ ప్రతులను వ్యవసాయ అధికారులతో ధ్రువీకరించుకొని తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సబ్సిడీ విత్తనాలను రైతు సోదరులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రైతులు తొందరపడకుండా, వర్షాలు పడ్డాక భూమిలో సరైన పదును (తేమ) చూసుకుని జీలుగు విత్తనాలు చల్లుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు పిచ్చయ్య, నగేష్, పిఏసిఎస్ సీఈఓ మంద వెంకటేశ్వర్లు, సొసైటీ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక సారధి కళాకారుల బృందానికి సన్మానం



**అక్షర కలం చౌటుప్పల్**

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సాంస్కృతిక సారధి కళాకారుల బృందం బేటి పడావో బేటి బచావో,ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సాంస్కృతిక సారధి కళాకారుల బృందం బోయపల్లి రంగన్న,పాశం రాము,యాట సంధ్య,బోనాల నరేందర్,గుండెల లింగస్వామి,లావణ్య,సిద్దు కళాకారులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాచకొండ రమేష్ బాబు సన్మానించారు.ఈ సందర్భంగా రాచకొండ రమేష్ బాబు మాట్లాడుతూ కలకల కోసం కాదు కల ప్రజల కోసం కళాకారులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళాకారులను ప్రోత్సహిస్తూ ప్రజలకు వారి కల నైపుణ్యాన్ని ప్రదర్శిస్తు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు,యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి కొండ నవీన్ గౌడ్,చిలువేరు అంజయ్య, పాల్గొన్నారు.

## చెక్ బౌన్స్ కేసులో ఆరు నెలల జైలు శిక్ష

**-- నిందితుడికి జైలు శిక్ష, జరిమానా**



**అక్షరకలం కోదాడ**

చెక్ బౌన్స్ కేసులో నిందితుడికి ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ కోదాడ కోర్టు బుధవారం తీర్పు వెల్లడించింది. కోర్టు వివరాల ప్రకారం 2016వ సంవత్సరంలో కోదాడ పట్టణానికి చెందిన కర్నాటి అశోక్ వద్ద నుంచి ఎలగందుల శ్రీనివాసరావు రూ. 11 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. ఆ మొత్తానికి అశోక్‌కు చెక్ ఇచ్చాడు. అయితే, ఆ చెక్కును బ్యాంకులో వేయగా ఖాతాలో తగినంత సొమ్ము లేకపోవడంతో బౌన్స్ అయింది.దీనిపై బాధితుడు అశోక్ కోర్టును ఆశ్రయించారు. విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో నిందితుడు శ్రీనివాసరావుకు ఆరు నెలల జైలు శిక్షతో పాటు, చెక్ మొత్తమైన రూ. 11 లక్షలను బాధితుడికి చెల్లించాలని కోర్టు తీర్పునిచ్చింది. ఈ మొత్తాన్ని నెల రోజుల్లోగా చెల్లించని పక్షంలో, అదనంగా మరొక నెల జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని న్యాయస్థానం స్పష్టం చేసింది. బాధితుడి తరపున న్యాయవాది కంచర్ల శరత్ కుమార్ కోర్టులో వాదనలు వినిపించారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పరిశీలన

**అక్షరకలం, చౌటుప్పల్**

బిఆర్ఎస్ మలేషియా ఎంవైటిఏ ఆధ్వర్యంలో జూన్6, 2026న కౌలాలంపూర్‌లోని మాట్రేడ్ ఎగ్జిబిషన్ అండ్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతున్న సందర్భంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించారు తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గ్యాదర్ కిషోర్ కుమార్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలేషియా నగరంలో మొదటి సారి జరిగే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ వేడుకలకు తెలంగాణ ప్రజలు పెద్ద మొత్తంలో హాజరయ్యే విధంగా చూసుకోవాలని మలేషియా



బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు,ఎమ్వైటిఏ సభ్యులతో అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్లోబల్ ఎన్ఆర్ఐ,నాయకులు సురకంటి శ్రీనివాస్,ఎంవైటిఏ అధ్యక్షుడు ఎస్.తిరుపతి,మహిళా అధ్యక్షులు కిరణ్మయి,బిఆర్ఎస్ మలేషియా అధ్యక్షులు మారుతి,బి ఆర్ఎస్,రాష్ట్ర నాయకులు ఉపేందర్ గౌడ్,పడాల సతీష్,బిఆర్ఎస్,సభ్యులు మన్సూర్,సంతోష్,సందీప్,జ్యోతి,మౌనిక తదితరులు,పాల్గొన్నారు.

# డీసీఎంను ఢీకొట్టిన పర్యాటకుల బస్సు

## 10 ఏళ్ల బాలిక మృతి, 15 మందికి తీవ్ర గాయాలు!

**అక్షర కలం : నకరేకల్ నియోజకవర్గం**

నార్కట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రహదారిపై నిలిపి ఉంచిన డీసీఎం వాహనాన్ని పర్యాటకుల బస్సు వెనుక నుండి బలంగా ఢీకొట్టడంతో ఓ పదేళ్ల బాలిక అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం తెలకపల్లి గ్రామానికి చెందిన సుమారు 15 మంది పర్యాటకులు ఒక ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు (టి జి 07 యు 2888) లో ప్రయాణిస్తున్నారు. బుధవారం తెల్లవారుజామున సుమారు 4:30 గంటల ప్రాంతంలో నార్కట్‌పల్లి గ్రామ శివారులోని రాష్ట్ర రహదారి 2 రాగానే ఈ ప్రమాదం సంభవించింది. రోడ్డుపై నిలుచున్న ఓ డీసీఎం వాహనం (టి ఎన్ 18 బి ఎల్



0873) డ్రైవర్ ఎలాంటి ముందస్తు హెచ్చరికలు లేదా ఇండికేటర్ సిగ్నల్స్ ఇవ్వకుండా అకస్మాత్తుగా వాహనాన్ని రోడ్డుపైనే నిలిపివేశాడు. ?అదే సమయంలో వెనుక నుండి వస్తున్న ట్రావెల్స్ బస్సు డ్రైవర్ తన వాహనాన్ని అతివేగంగా, అజాగ్రత్తగా నడపడం వల్ల రోడ్డుపై ఆగి ఉన్న డీసీఎంను గమనించలేకపోయాడు. దీంతో బస్సు నియంత్రణ కోల్పోయి డీసీఎం వెనుక భాగాన్ని అత్యంత వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు బస్సు ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జయ్యింది. ప్రమాదం జరిగిన వెంటనే సమాచారం అందుకున్న నార్కట్‌పల్లి పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బస్సు డ్రైవర్‌తో పాటు 15 మంది ప్రయాణికులను 108 అంబులెన్స్ ద్వారా నార్కట్‌పల్లిలోని కామినేని ఆసుపత్రికి తరలించారు. ?అయితే ఆసుపత్రిలో అత్యవసర చికిత్స పొందుతూ తెలకపల్లి గ్రామానికి చెందిన ఎనగందుల ద్రోణిక (10) అనే బాలిక మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మిగిలిన క్షతగాత్రులకు ప్రస్తుతం కామినేని ఆసుపత్రిలోనే వైద్యులు అత్యవసర చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాద ఘటనపై మృతురాలైన బాలిక తండ్రి ఎనగందుల నరేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నార్కట్‌పల్లి ఎస్సై విష్ణుమూర్తి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు . ఎస్సై విష్ణుమూర్తి ఆదేశాల మేరకు పోలీసులు ప్రమాద స్థలాన్ని పరిశీలించి, కేసును పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు. రహదారిపై అజాగ్రత్తగా వాహనాలు నిలపడం, అతివేగమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణాలని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు.

## విద్యుత్ శాఖ నిర్లక్ష్యానికి మరో బలి

**చందూర్ మండలంలో కరెంట్ షాక్‌తో యువకుడు మృతి**

**అక్షరకలం, చండూరు**





నల్లగొండ జిల్లా చండూరు మండలం చొప్పరివారి గూడెంలో విద్యుత్ శాఖ అధికారుల ఘోర నిర్లక్ష్యం కారణంగా ఓ నిండు ప్రాణం గాల్లో కలిసిపోయింది. గ్రామానికి చెందిన చొప్పరి చందు(20)అనే యువకుడు పొలం వద్దకు వెళ్తుండగా, రెండు కరెంట్ స్తంభాల మధ్య చేతికి అందేంత తక్కువ ఎత్తులో వేలాడుతున్న లూజ్ వైర్లు ప్రమాదవశాత్తు తగలడంతో తీవ్రమైన విద్యుత్ షాక్‌కు గురై ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడు. చొప్పరివారి గూడెంతో పాటు పరిసర గ్రామాల్లోని వ్యవసాయ క్షేత్రాల వద్ద ప్రమాదకరంగా ఉన్న లూజ్ వైర్ల సమస్యపై గతంలోనే పలుమార్లు విద్యుత్ సిబ్బందికి ఫిర్యాదు చేసినా వారు ఏమాత్రం పట్టించుకోలేదని, కనీసం చండూరు ఏఈ కి ఫోన్ చేసినా అందుబాటులో ఉండరని స్థానిక రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల అలసత్వం వల్లే చందు ప్రాణాలు కోల్పోయాడని, ఈ మృతికి ఏఈ తో పాటు విద్యుత్ శాఖనే పూర్తి బాధ్యత వహించాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## సేవలకు గుర్తింపు... జీవో 21 విడుదల

**అక్షరకలం నల్గొండ**

జూనియర్ కళాశాలల్లో పనిచేసి, డిగ్రీ కళాశాలలకు పదోన్నతి పొందిన అధ్యాపకుల కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ ( సిఏఎస్) పదోన్నతులకు జూనియర్ కళాశాల సేవాకాలాన్ని 50శాతం గుర్తిస్తూ ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ 21ని బుధవారం జారీ చేసింది.గతంలో కేవలం యూజీసీ 1996 స్కేళ్లకే



పరిమితమైన ఈ విధానాన్ని, యూజీసీ 2006, 2016 పే స్కేళ్లకు కూడా వర్తింపజేయాలని ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపకుల సంఘం గత 15 ఏళ్లుగా పోరాడుతోంది. సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఎన్. గోపి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ కదారు సురేందర్ రెడ్డి ల నాయకత్వంలో చేసిన కృషి వల్లే ఈ ఉత్తర్వులు సాధ్యమయ్యాయని యూనియన్ నాయకులు పేర్కొన్నారు. జూనియర్ లెక్చరర్, లైబ్రేరియన్, ఫిజికల్ డైరెక్టర్ సేవల్లో 5 ఏళ్లు మినహాయించి, మిగిలిన కాలంలో 50 శాతాన్ని అసిస్టెంట్ ప్రొఫెసర్ సీనియర్, సెలక్షన్ గ్రేడ్, ప్రొఫెసర్ పదోన్నతులకు లెక్కిస్తారు.?జీవో 24 ప్రకారం స్టేట్ స్కేల్ నుండి యూజీసీ స్కేల్‌కు మారిన వారి స్టేట్ స్కేల్ కాలంలో 50 శాతాన్ని పరిగణనలోకి తీసుకుంటారు.?నెట్ /సెట్ / పీహెచ్డీ అర్హతలకు ముందరి డిగ్రీ లెక్చరర్ సేవల్లో 50 శాతాన్ని ప్రమోషన్లకు గుర్తిస్తారు. ?ఈ ఘన విజయంపై రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఎస్. రాజారామ్, నల్లగొండ జిల్లా ప్రాథమిక సభ్యులు సంఘం కేంద్ర నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## జాన్ సుదాకర్ పదోన్నతి

**నారాయణపేటలో భారతీయ కిసాన్ సంఘం ఘన వీడ్కోలు, రైతుల అభివాదాలు;**

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, జూన్, 03)**

నారాయణపేట: జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుదాకర్ ఉన్నత పదవికి ప్రమోషన్ కావడంతో నగరంలో భారతీయ కిసాన్ సంఘం ఆధ్వర్యంలో ఘన వీడ్కోలు కార్యక్రమం జైన్ చేయబడి రైతులు, నాయకులు ఆయన సేవలను ప్రశంసించారు. కార్యక్రమానికి రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబా, జిల్లా ఉపాధ్యక్షులు శరణమయ్య స్వామి, సహ కార్యదర్శి ప్రభువు మిస్కిన్, సహకార దర్శి ఒబులపురం



మహిపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సూర్యకాంత్ శాలువా ముఖ్యాతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో రైతుల ఆరాధ దైవం శ్రీ భగవాన్ బలరాముని ఫోటోకు పూజా-సత్కారం చేయగా, తదుపరి జాన్ సుదాకర్ గారిని ఘనంగా సన్మానం చేశారు. వేదికపై మాట్లాడిన రాష్ట్ర నాయకుడు వెంకోబా మాట్లాడుతూ, "జాన్ సుదాకర్ రాత్రి పగలు లేకుండా రైతుల సమస్యలపై వెంటనే స్పందించే బాధ్యతగల అధికారి. ఆయన పనిలో రైతుల పట్ల ప్రేమ స్పందన స్పష్టంగా కనిపిస్తుంది. జిల్లాలోని అన్ని మండలాల్లో రైతుల ఆవశ్యకతలను పరిగణలోకి తీసుకుని సమస్యలు పరిష్కరించి, అధికారులతో కలిసి పనిచేసి వ్యవసాయ శాఖకు పేరు తెచ్చుకున్నారు" అని పేర్కొన్నారు. వెంకోబా జాన్ గారి సేవలను గుర్తుచేస్తూ, ఆయన నాలుగు కలెక్టర్లతో సానుకూల సంబంధాలు ఏర్పరచి, పంట దిగుబడులు, విత్తనాల పంపిణీ, ఎరువుల సరఫరా, రసాయనిక మందుల పిచికారీలకు సహకారం వంటి విధుల్లో కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన ఇలా సమర్థంగా సేవలందించడం నారాయణపేట రైతులకు అదృష్టమన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కొత్తగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా వ్యవసాయ అధికారి సఖియా నాయక్, ఉద్యాన శాఖ జిల్లా అధికారి సాయి బాబూ, వివిధ శాఖా అధికారులు, ఎరువుల--మందుల దుకాణ యజమానులు, అసోసియేషన్ సభ్యులు, మైత్రులు మరియు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. కార్యక్రమం భావోద్వేగంగా ముగిసిన తర్వాత పాల్గొన్నవారు జాన్ సుదాకర్ గారి భవిష్యత్తులో కూడా రైతుల హితం కోసం పనిచేస్తూనే ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడిగా అశ్వాక్ ఏకగ్రీవ ఎన్నిక!

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే-ఐజేయూ) నల్లగొండ జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికల్లో యెహ్తెమాద్ ఉర్దూ దినపత్రికకు చెందిన సీనియర్ పాత్రికేయుడు అశ్వాక్ జిల్లా ఉపాధ్యక్షుడి గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా జర్నలిస్టుల సమావేశంలో సభ్యులందరి సమ్మతితో ఆయనను ఈ పదవికి ఎంపిక చేసినట్లు ఎన్నికల నిర్వాహకులు ప్రకటించారు. టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా కమిటీ బలోపేతం, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, వృత్తి పరమైన హక్కుల సాధన కోసం కృషి చేస్తానని అశ్వాక్ తెలిపారు.



## హరీష్‌తో జాగ్రత్త కెటిఆర్

**బిఆర్ఎస్ పార్టీలో నాయకత్వ సమస్య ఉంది**

**ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ సంచలన వ్యాఖ్యలు**

**హైదరాబాద్,**

మాజీ మంత్రి హరీష్‌రావుతో రాజకీయంగా ప్రమాదం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గుర్తించారని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ హెచ్చరించారు. సీఎల్పీ మీడియా హాల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పలు రాజకీయ అంశాలపై స్పందించారు. హరీష్‌రావుతో కేటీఆర్ చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారని, బీఆర్ఎస్‌లో నాయకత్వ సంక్షోభం నెలకొందని ఆయన అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కూడా అద్దంకి దయాకర్ విమర్శలు చేశారు. పదవుల కోసం త్యాగాలు చేశానని చెప్పే కేసీఆర్, ప్రతిపక్ష నాయకుడి హోదాకు రాజీనామా చేయాలన్నారు. ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టుపై వస్తున్న విమర్శలను ఖండించిన ఆయన, భవిష్యత్తు లేని నాయకులకే ఫ్యూచర్ సిటీపై భయం పట్టుకుందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం టాప్-100 కంపెనీలను ఫ్యూచర్ సిటీకి తీసుకొచ్చే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. అలాగే మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంపై కేటీఆర్‌కు పూర్తి అవగాహన లేదని, అవసరమైతే దానిపై ప్రత్యేకంగా క్లాస్ చెబుతామని ఎద్దేవా చేశారు. బీజేపీ నాయకత్వంపై సొంత పార్టీ నేతలకే



నమ్మకం లేదన్న అద్దంకి దయాకర్, ప్రజలు మాత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని విశ్వసిస్తున్నారని పేర్కొన్నారు. రెచ్చగొట్టే రాజకీయాలు చేసి లబ్ది పొందాలని ప్రయత్నించవద్దని ప్రతిపక్షాలకు అద్దంకి దయాకర్ సూచించారు.

